



నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 03 మార్చి 2026


## ప్రభుత్వ భూమి అక్రమ మట్టి

# ఇసుక రవాణా ?



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని కొండాపూర్ శివారు 555 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి సుమారు 300 ఎకరాలకు పైగా విస్తరించి ఉంది. ఈ భూమి చుట్టూ దొబ్బకుంట, సీతారామ కుంట, హరిదాస్‌పూర్ గ్రామాలు ఉన్నాయి. హరిదాస్‌పూర్ గ్రామం పక్కన వాగు, కొండాపూర్ చెరువు ఉండటంతో ఈ ప్రాంతం నుంచి మట్టి, మొరం, బేస్మెంట్ రాయి, పునాది రాయి, ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రాత్రివేళల్లో వెంచర్లకు తరలింపు**

గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం అవసరాల పేరుతో వాగులోని ఇసుక,

మిగతా 2 లో..

## నిమ్జ్‌లో మౌలిక వసతుల కల్పనకు

# కసరత్తు

- ఇప్పటి కే సేకరించిన భూముల్లో రోడ్లు, ఇతరత్ర వసతులు కల్పించేలా ప్రణాళికలు
- నిమ్జ్ , రెవెన్యూ, సర్వే, టీజిఐఐసి అధికారులతో సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష సమావేశం
- సమీక్ష లో పాల్గొన్న జగ్గారెడ్డి, అడిషనల్ కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పాండు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

నిమ్జ్ లో మౌలిక వసతులు కల్పించే ఎస్ఆర్అర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను అప్పగించాలని కలెక్టర్ సూచించారు. లే అవుట్ అభివృద్ధి చేసేందుకు వీలుగా పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. లే అవుట్ ప్రకారం రోడ్లు, ఇతరత్ర

మిగతా 2 లో..

## ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి



మిగతా 2 లో..

## మార్చి 12న పటాన్ చెరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



8లో..

## గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం



8లో..

## కొల్చారం మండల గ్రామపంచాయతీ నిధులు

# లక్షల్లో గోల్ మాల్

- కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న వ్యక్తితో పలు గ్రామపంచాయతీ కార్యదర్శులు కుమ్మక్కై...
- లక్షల్లో గ్రామపంచాయతీ నిధులను కంప్యూటర్ ఆపరేటర్ అకౌంట్లో వేసిన వైనం...
- విషయము తెలిసిన కూడా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గానీ మండల పంచాయతీ అధికారి గాని పట్టించుకున్న పాపాన పోలేదు.....



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్ (మహేందర్ కోట) తో కుమ్మక్కై లక్షల రూపాయలు గ్రామపంచాయతీ నిధులు స్వాహా చేసిన వైనం ఇది. ఈ విషయమై మండల పరిషత్ అభివృద్ధి అధికారి గానీ మండల పంచాయతీ అధికారి గాని పట్టించుకున్న పాపాన పోలేదు. మాకు ఏమీ తెలియదు అన్నట్లుగా చేతులెత్తేశారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వివరణ పంచాయతీ కార్యదర్శులు ఖర్చు చేసిన వివరాలు వాటికి సంబంధించిన బిల్లులు ఆధారాలు చూపించకుండా ఆధారాలు లేకుండా గ్రామపంచాయతీ నిధులను కార్యదర్శుల అకౌంట్లో వేసుకున్నట్లయితే వారి పైన చర్యలు తీసుకుంటామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఫీక్ ఉన్నిసా బేగం తెలిపారు కంప్యూటర్ ఆపరేటర్

మిగతా 2 లో..

## సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా



మిగతా 2 లో..

# ప్రభుత్వ భూమి అక్రమ మట్టి ఇసుక రవాణా ?

(మొదటి పేజీ తరువాయి..)

చెరువు ఎండిన తర్వాత నల్ల మట్టి, బేస్మెంట్ రాయి, పునాదిరాయి తరలింపులు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అయితే రాత్రివేళల్లో సమీపంలోని ప్రైవేట్ వెంచర్లకు కూడా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి, రాయి, ఇసుక తరలింపులు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అధికారులపై ఒత్తిడి ఆరోపణలు

అనుమతులు లేకుండా రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తే, వారిపై బదిలీ ఒత్తిడులు తీసుకువస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ అండతో అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

సమగ్ర దర్యాప్తు చేయాలని ప్రజల డిమాండ్

ఉన్నతాధికారులు ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజా అవసరాల కోసం సరుకు తరలించాల్సి వస్తే తగిన అనుమతులు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చూడాలని సూచిస్తున్నారు. అక్రమాలను అరికట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి



**కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని, మండల స్థాయిలో ప్రజావాణి యధాతథంగా కొనసాగుతుందని, శాఖల వారీగా పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని, అధికారులం దరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి, అనంతరం అధికారులతో శాఖల వారీగా పనితీరుపై సమీక్షించారు.ముందుగా ప్రజావాణిలోవివిధ సమస్యలపై ప్రజలు తమ సమస్యలను కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని ప్రతి సోమవారం ప్రజల సమస్యలపై ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయిలో ప్రజావాణి యధాతథంగా కొనసాగుతుందని ప్రజలు అందించిన దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కార దిశగా కృషి చేయాలని ఆదేశించారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, వివిధ అంశాలపై ప్రజలునుడి 74 దరఖాస్తుల సమర్పించారని తెలిపారు.ప్రజలు అందించిన దరఖాస్తులపై అర్హత మేరకు పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరుపై చర్చించారు. చిత్తశుద్ధితో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు. ప్రత్యేక చొరవ చూపాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏఓ యూనస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కొల్చారం మండల గ్రామపంచాయతీ నిధులు..లక్షల్లో గోల్

(మొదటి పేజీ తరువాయి..)

(మహేందర్ కోట) వివరణ

గామపంచాయతీ కార్యదర్శులు నా అకౌంట్ లో లక్షలాది రూపాయలు జమ చేసిన మాట వాస్తవమే నా అకౌంట్లో వేసిన లక్షలాది రూపాయలను తిరిగి పంచాయతీ కార్యదర్శి అకౌంట్లో వేశాను .కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామానికి చెందిన దండు ప్రశాంత్ మరి కొంతమంది యువకులు సోమవారం ఆధారాలతో సహా ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో అధికారులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని వరిగుంతం రంగంపేట సంగాయిపేట పోతిరెడ్డిపల్లి కొంగోడు గ్రామపంచాయతీలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ (మహేందర్ కోట) గా పనిచేస్తున్న వారి అకౌంట్లో నిధులు మళ్లించారని ఫిర్యాదు చేశారు. కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా గతంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన వ్యక్తి ప్రస్తుతము గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న వ్యక్తి గ్రామసభలో ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన ఖర్చు వివరాలు అడగగా ఖర్చు చేసిన వివరాలు చూపించలేకపోయారన్నారు. నిధులు మొత్తం కంప్యూటర్ ఆపరేటర్ తో కలసి కుమ్మక్కై స్వాహా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్చారం మండలంలోని పలు గ్రామాల పంచాయతీలలో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. గ్రామపంచాయతీ నిధులు కంప్యూటర్ ఆపరేటర్ అకౌంట్లోకి ఎలా జమ చేస్తారని ఈ సందర్భంగా వరిగుంతం గ్రామ యువకులు ఎంపీడీవో రఫీక్ ఉనిసా బేగం ఎంపిఓ కృష్ణవేణి లను నిలదీశారు. ఈ విషయమై గత వారం ఫిర్యాదు చేసినప్పటికీ పంచాయతీ కార్యదర్శులపై గాని లక్షల్లో రూపాయలు తన అకౌంట్లు వేసుకున్న కంప్యూటర్ ఆపరేటర్ పైన గాని చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్టిఐ వేయడం జరిగిందని వరిగుంతం గ్రామానికి చెందిన దండు ప్రశాంత్ తెలిపారు

# నిమ్జ్‌లో మౌలిక వసతుల కల్పనకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి..)

మౌలిక వసతులు కల్పించేందుకు సేకరించిన భూముల్లో హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గతంలోనే భూములు తీసుకుని రైతులకు నష్ట పరిహారం చెల్లించామని కానీ మొన్నటివరకు ఆ భూముల్లో పనులు చేపట్టకపోవడంతో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఇచ్చామని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు చేపట్టనుండటం తో ఇకపై పంటలు వేయకుండా చూడాలని, ఐదివరకే పంటలు వేసి ఉంటే కోతలు పూర్తయ్యే వరకు వేచి చూడాలన్నారు. సర్వే ఎలాంటి ఆటంకాలు లేకుండా శాంతియుత వాతావరణం లో నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సర్వే సందర్భంగా వేసిన హద్దు రాళ్ళను రైతులేవరూ తొలగించవద్దని, అలా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ లు మాధురి, పాండు లతో పాటు టీజిఐఐసి జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి , తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 165 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.అంతకుముందు జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని గురుకులాలు మరియు హాస్టల్లో భోజనం, వసతి ఇతరత విషయాలను పర్యవేక్షణ చేయడానికి ఒక జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ పండుగ

**రామాయంపేట మేజర్ న్యూస్**




మంజీర విద్యాలయంలో హోలీ పండుగ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, రంగులమయంగా మారాయి అన్నారూ . ఈ సందర్భంగా కరెస్పాండంట్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు కలిసి 'వసంతోత్సవం' నిర్వహించారు.పర్యావరణ హితం: విద్యార్థులు కేవలం ప్రకృతి సిద్ధమైన (నాచురల్ కలర్స్ ) రంగులను మాత్రమే ఉపయోగించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.సాంస్కృతిక కార్యక్రమాలు: విద్యార్థులు హోలీ విశిష్టతను చాటిచెప్పే పాటలు, నృత్య రూపకాలను ప్రదర్శించారు.సందేశం: ఈ సందర్భంగా వాసవి మాట్లాడుతూ.. రంగుల పండుగ హోలీ అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని, ఐక్యమత్యానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ప్రిన్సిపల్ సురేష్ కుమార్, మౌనిక మీనా శ్రీనివాస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తులు ఆహ్వానం...

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

సబ్సిడీపై వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని పెద్ద శంకరంపేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ సోమవారం తెలిపారు. పెద్ద శంకరంపేట మండలంలో స్వయం సహాయక సంఘాలకు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు. రైతు ఉత్పత్తి సంఘాలకు రాయితీ పై నాలుగు లక్షల వరకు డ్రోన్స్ పరికరాలు సరఫరా చేయబడతాయన్నారు. ఆసక్తిగల సంఘాలు డిడిని తీసి దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. సంబంధిత పీఠ వ్యవసాయ శాఖ కార్యాలయంలో వివరాలకు సంప్రదించాలని పేర్కొన్నారు..

# పేట మండల విద్యాధికారిగా వెన్ను శేఖర్ బాధ్యతల స్వీకరణ..

**పెద్ద శంకరంపేట్.మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట మండల విద్యాధికారిగా మండల పరిధిలోని శిలాపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెన్ను శేఖర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. పేటలోని మండల వనరుల కేంద్రంలో ఉద్యోగ విరమణ పొందిన మండల విద్యాధికారి డి వెంకటేశం నుండి ఎంఈఓ గా పదవీ బాధ్యతలను ఎం ఆర్ సి కార్యాలయంలో స్వీకరించారు.. గతంలో పేట మండల విద్యాధికారిగా పనిచేసిన డి వెంకటేశం ఉద్యోగ విరమణ పొందడంతో వెన్ను శేఖర్ పేట మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మాజీ ఎంఈఓ డి వెంకటేశం నూతన ఎంఈఓ శేఖర్ ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పెద్ద శంకరంపేట మండలంలో విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన ఎంఈఓ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మారుతి కుమార్ శ్రీనివాస్ సత్య కుమార్. అశోక్ రెడ్డి సుధీర్ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది సంపత్ రెడ్డి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# పేటలో కామ దహనం...

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

హోలీ పండుగ సందర్భంగా పెద్ద శంకరంపేట తో పాటుపలు గ్రామాలలో చతుర్దశి కామ దహనం నిర్వహించారు. పెద్ద శంకరంపేటలో పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద... మార్కండేయ పద్మశాలి సంఘం వద్ద. నీలి కుల సంఘం వద్ద. పలు ప్రదాన కూడలిలో కామ దహనం కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో యువకులు ప్రజలు హోలీ పండుగలు జరుపుకున్నారు..

# విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్‌లు దోహదం

## జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మణయ్య

## జోగిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే



**అందోల్ మేజర్ న్యూస్ :**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేం దుకు సైన్స్ ఫెయిర్‌లు దోహద పడుతాయాన్ని జిల్లా పీఆర్టీయు అధ్యక్షులు మణయ్య అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సోమవారం సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగానే జన్య ఫౌండేషన్ వారు నిర్వహించిన జన్య ఆన్యువల్ డే ఈవెంట్స్ లలో భాగంగా మొదటి కేటగిరి జన్య సైంటిఫిక్ రంగోలి (జసర్), రెండొవ కేటగిరి జన్య క్రియేటివ్ ఫెయిర్ (జేసీఫ్ ) మూడోవ కేటగిరి జన్య సోషల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ (జేసిక్ ) కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికితీసే విధంగానూ, వివిధ విభాగాలలో వారి నైపుణ్యతను పెంపొందించుకోవడానికి కళలను ప్రదర్శించడానికి చాల చక్కగా ఉపయోగపడింది. సైన్స్ డే రోజు జరిగిన ఈ మూడు కేటగిరీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినటు వంటి విద్యార్థులకు జన్య ఫౌండేషన్ వారు అందజేసిన బహుమతులు మెడల్స్ మెమొంటోస్, సర్టిఫికెట్స్ ను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు నరేష్ కుమార్, ఉపాధ్యా యులు నరోత్తం, త్రినాథ్, రాములు, అనిల్, హనుమంత్ రాజ్, రవి కుమార్, చంద్ర శేఖర్, విజయ, నిరీక్షణ, దయాశీల, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బాయ్స్ హాస్టల్, రేషన్ షాపుల ఆకస్మిక తనిఖీలు

## తహసిల్దార్ అశోక్




**కొండాపూర్ మేజర్ న్యూస్**

తోగర్ పల్లి గ్రామంలో ఉన్న బీసీ బాయ్స్ హాస్టల్ . రేషన్ షాపులను తహసిల్దార్ అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా, వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ "విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందాలి. హాస్టల్ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచాలి. పిల్లల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించం" అని స్పష్టం చేశారు.రేషన్ షాపుల తనిఖీలో భాగంగా ప్రతినెల లబ్ధిదారులకు సరుకులు సమయానుకూలంగా అందించాలన్నారు. "రేషన్ డీలర్లు సమయపాలన పాటిస్తూ షాపులు తెరిచి ఉంచాలి. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం. తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్త వహించాలి" అని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్‌ను కూడా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.తహసిల్దార్ వెంట ఆర్ఐ నసీరుసెన్, జీపిఓపాల్గొన్నారు. లబ్ధిదారులు కూడా హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# సింగీతం గ్రామంలో జాబ్ మేళా విజయవంతం

# యువత సద్వినియోగం చేసుకోవాలి



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సింగీతం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నాడు సర్పంచ్ శ్రీమతి కె. శ్రావణి నిరంజన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది.ఈ జాబ్ మేళాలో ప్రముఖ సంస్థ పుస్కాల్ అగ్రిటెక్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొని అభ్యర్థుల ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 30 నుండి 40 మంది గ్రామ మరియు పరిసర ప్రాంతాల యువత ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అర్హతలకు అనుగుణంగా అవకాశాలను పొందేందుకు ఇంటర్వ్యూలు ఎదుర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కె. శ్రావణి నిరంజన్ మాట్లాడుతూ, గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గ్రామ పంచాయతీ ముఖ్య లక్ష్యమని తెలిపారు. యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని సంస్థలను గ్రామానికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మరియు దీ=ూ మండల నాయకులు నిరంజన్, ఉపసర్పంచ్ పీజీ మహేష్, వార్డ్ సభ్యులు ప్రభాకర్, యాదమ్మ, మొగులయ్య, ప్రశాంత్, టి. మొగులయ్య, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ మైండ్ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్

## ముఖ్య అతిథిగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శితో పాజి అనంత కిషన్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సోమవారం సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి సండే మార్కెట్ లోని మాస్టర్ మైండ్స్ ఈ టెక్నో పాఠశాలలో కరస్పాండెంట్ నవనీత సంతోష్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు...ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజి అనంతకిషన్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తోపాజి తేజావతి, 10 వ వార్డు కౌన్సిలర్ శైలేష్ రెడ్డి పాల్గొన్నారు.విద్యార్థులు తయారు చేసిన అద్భుతమైన ఆవిష్కరణలు చూసి విద్యార్థులను అభినందించారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ మాట్లాడుతూ సైన్స్ మానవ జీవితంలో ఒక భాగమైందని, మనిషి అంతరిక్షాన్ని శాసించే స్థాయికి చేరుకున్నాడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ది మాస్టర్ మైండ్స్ ఈ టెక్నో స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో సోమవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో హోలీ వేడుకలు అంబరాన్ని అంటాయి. గ్రామంలోని యువకులు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్ మాట్లాడుతూ హోలీ అంటే హోలీక రాక్షసి దహనానికి సంబందించినదని, పవిత్రమైన అగ్నితో చెడును నాశనం చేయడాన్ని సూచిస్తుందని ఆయన అన్నారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి, భూమి పూజ.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని-ఉసిరికెపల్లి గ్రామంలో ,సోమవారం నాడు మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసినారు .ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు, ప్రభుత్వము రూపాయలు 10 లక్షలు మంజూరు చేసినట్లు గ్రామ సర్పంచ్ ఎస్ శ్రీకాంత్ రెడ్డి తెలిపినారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తో పాటు ఏఈ కృష్ణ , కార్యదర్శి నర్సింలు ,రాజు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమలలో విచ్చలవిడిగా కాల్చివేతలు



## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

**జిన్నారం మేజర్ న్యూస్:**
గ్రేటర్ బొల్లారం ఎండ్రిచ్ పారిశ్రామికవాడలో నిబంధనలకు విరుద్ధంగా ఓ పరిశ్రమ చెత్తా చెదారం ప్లాస్టిక్ గణవ్యర్థాలు కాల్చివేతలు చేపడుతుండడంతో విచ్చలవిడిగా వాయు కాలుష్యం నెలకొంటుందని స్థానికులు, పక్కనే నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ లో నివాసముండే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వివిఎస్ చైతన్య టెక్నాలజీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్వాహకులు పరిశ్రమలో పోగైన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పెద్ద ఎత్తున కాల్చివేతలు జరపడంతో వాయువులు వెలువడి చుట్టుపక్కల అపార్ట్మెంట్లో పరిశ్రమల వరకు వ్యాపిస్తున్నాయని స్థానికంగా ఆగ్రహం వ్యక్తం అవుతుంది. సామాన్య జనజీవనంతోపాటు పర్యావరణ విఘూతానికి పాల్పడుతున్న పరిశ్రమ నిర్వాకంపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం

**మునిపల్లి మేజర్ న్యూస్ :**
మండలంలోని నూతనంగా ఎన్నికైన పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం ఈ నెల 4వ తేది బుధవారం నుండి 8వ తేది ఆదివారం వరకు 5 రోజులుగా ఉదయం 9. గంటలకు అల్లాపూర్, బుసారెడ్డిపల్లి, బొడపల్లి, హైద్లాపూర్, ఖమ్మంపల్లి, మల్లారెడ్డిపేట, మల్లిఖార్జునపల్లి, మునిపల్లి, పెద్ద గోపులారం, పోల్కంపల్లి తక్కడపల్లి గ్రామాలలో మూడు విడతాలలో భాగంగా మొదటి విడతగా కొత్తగా ఎన్నికోబడిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు పంచాయత్ రాజ్ చట్టం, వార్డు సభ్యుల హక్కులు, విధుల పై రైతు వేదిక, మునిపల్లి నందు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపిడివో తెలిపారు.

# పూర్వ నైపుణ్యాలకు అధికారిక గుర్తింపు ఆర్ పి ఎల్ శిక్షణ కార్యక్రమాలు మరియు సామర్థ్య వికాస కార్యక్రమాలు




**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**
ఆత్మ సౌజన్యంతో సహకారంతో రాయికోడ్ డివిజన్ మండలంలోని కర్చల్ గ్రామ రైతు వేదిక,పోల్కంపల్లి గ్రామం, బుధేర రైతు వేదిక,దేవునూర్ రైతు వేదిక లో మొత్తంగా3 శిక్షణ కార్యక్రమాలు 2 కెపాసిటీ బిల్డింగ్ లు నిర్వహించడం జరిగింది. క్రింది అంశాలపై శిక్షణ కల్పించడం జరిగింది. 1) HT Cotton (హెర్బిసైడ్ టాలరెంట్ పత్తి) హెర్బిసైడ్‌ను తట్టుకునే లక్షణం ఉన్న పత్తి రకం. అనధికార విత్తనాల వినియోగం వల్ల చట్టపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉంది ఒకే రకమైన మందులపై ఆధారపడటం వల్ల కలుపు మొక్కల నిరోధకత పెరిగే ప్రమాదం ఉంది.పర్యావరణ సమతుల్యత, నేల సూక్ష్మజీవులపై ప్రతికూల ప్రభావాలు కలగవచ్చు రైతులు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి మాత్రమే విత్తనాలు, మందులు వినియోగించాలి. 2) *Nano Urea Ê Nano DAP వినియోగం తక్కువ పరిమాణంలో అధిక ఫలితం ఇచ్చే ఆధునిక ఎరువులు.నేలలో పోషకాలు సమర్థవంతంగా అందించడంలో సహాయపడతాయి.సంప్రదాయ యూరియా డిఏపీ వినియోగాన్ని తగ్గించి ఖర్చు తగ్గించవచ్చు.ఆకుపై పిచికారీ విధానం ద్వారా ఉపయోగించాలి.నేల ఆరోగ్య కార్డు సిఫార్సుల ఆధారంగా మాత్రమే వినియోగించాలి. 3) సహజ వ్యవసాయం (Natural Farming) రసాయన ఎరువులు, మందులు తగ్గించి జీవామృతం, ఘన జీవామృతం, నీమాస్త్రం వంటి ద్రావణాల వినియోగం.నేల ఆరోగ్యం మెరుగుపడి, ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి. 4) మిద్దె తోటల పెంపకం (Kitchen Gardening) ఇంటి అవసరాల కోసం కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల సాగు.కుటుంబానికి పోషకాహార భద్రత తక్కువ స్థలంలో ఎక్కువ లాభంమహిళా సంఘాలు, రైతు సమూహాలు దీనిని స్వయం ఉపాధి మార్గంగా అభివృద్ధి చేసుకోవచ్చు.ఈయొక్క కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు ఏవో సారిక,ఏ ఆర్ ఎస్ బసంత్పూర్ శాస్త్రవేత్త విజయలక్ష్మి ,మండల వ్యవసాయ అధికారులు,సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఆత్మ సిబ్బంది రమేష్ ,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన18 వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
సదాశివపేట పట్టణంలో శాస్త్రిరోడ్డు కు 73 లక్షల నిధులు మంజూరు చేసినందుకు 18 వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ నిర్మల జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వార్డుకు 2 బోర్లు మరియు 24 లక్షలతో అంతర్గత అండర్ గ్రౌండ్ డ్రైన్, జజ రోడ్లు మంజూరు చేయించారు. ఇక ముందు కూడా వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు అన్నివిధాలుగా అండగా ఉంటానని, ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు అన్ని కుడా సకాలంలో అందేవిధంగా కృషి చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ వార్డు ప్రజలు జగ్గారెడ్డికి, నిర్మల జగ్గారెడ్డి కి ధన్యావాదాలు తెలియచేసారు.

# ఘనంగా కొత్వాల్ జయరాం రెడ్డి వర్ధంతి

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ శాఖ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తండ్రి స్వర్గీయ కొత్వాల్ జయరాం రెడ్డి వర్ధంతి దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పేద మహిళలకు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తనయుడు జూనియర్ జయరాం రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు.దాదాపు 1,000 మంది మహిళలకు చీరలు అందజేశారు. తన తండ్రి కలలను నిజం చేస్తూ పేదలకు అండగా ఉంటానని కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కేజేఆర్ కుటుంబ సభ్యులు, పేద మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షకు బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగలిగిద్ద మండలం కరస్ గుత్తి గిరిజన గురుకుల కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష రాయడం కోసం ఆటోలలో అవస్థలు పడుతూ వెళ్తున్న విద్యార్థుల సమస్యలను తెలుసుకుని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి శనివారం ఆర్టీసీ అధికారులతో మాట్లాడి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించారు బస్సులో వెళ్తున్న విద్యార్థులు సంతోషం వ్యక్తపరిచి ఎమ్మెల్యే సంజీవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ఘనంగా బిఆర్ఎస్ యువ నాయకులు పట్నం రవితేజ పుట్టినరోజు వేడుకలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్నం మాణిక్యం తనయుడు పట్నం రవితేజ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక కేంద్ర ఆసుపత్రి ఆవరణలో వెయ్యి మంది పేదలకు అన్నదానం చేశారు. అలాగే ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రవితేజ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని పట్నం మాణిక్యం యువసేన నాయకులు సాయి బాషా, మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, పట్నం మాణిక్యం యువసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయకట్టు మరమత్తులకు శంకుస్థాపన్ చేసిన ఎమ్మెల్యే





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలోని దుధగోండ గ్రామ పంచాయతీ పరిధిలో గల గట్ లింగంపల్లి దగ్గర ఇరిగేషన్ శాఖ ద్వారా 48.7లక్షల రూపాయలతో ఎడమ కాలువ 1.4 కిలో మీటర్లు మరియు కుడి కాలువ 1.2 కిలోమీటర్ల గాను మొత్తం 240 ఎకరాలకు మీరు అందించేందుకు సోమవారం ఆయకట్టు మరమత్తులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఆయకట్టు ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని దీని ద్వారా 240 నుండి 300 ఎకరాల వరకు పంటను సాగు చేసుకోవచ్చని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు గత ప్రభుత్వం ఈ గట్ లీగంపల్లి ప్రాజెక్టును ఏర్పాటు చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అసలు పట్టించుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఇరిగేషన్ అధికారులు, భోజి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బ్రహ్మానంద రెడ్డి, శేరి రాజు మాజీ సర్పంచ్లు, శ్రీకాంత్ రెడ్డి, దుదగొండ గ్రామ సర్పంచ్ చశీద్ర లీలా, ఉప సర్పంచ్ ప్రతిభ అనిల్ పాటిల్, గ్రామ పెద్దలు దౌలత్ రావు పాటిల్ ధనరాజ్ పాటిల్,మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

# భక్తి మార్గమే శాంతికి మార్గం..!

- మహామండలేశ్వర సిద్ధేశ్వరానందగిరి
- వైభవంగా కొనసాగుతున్న రథయాత్ర
- ఆకట్టుకున్న మహిళల, కోలాటాలు





**న్యాల్కల్, మేజర్ న్యూస్ :**

భక్తి మార్గము మనసుకు ప్రశాంతతను ఇచ్చే పవిత్రమైన మార్గమని, దైవస్మరణ, దైవ జపం, ధ్యానం వంటి ఆధ్యాత్మిక ఆచరణలు మనలోని ఆందోళనలను తగ్గించి మనశ్శాంతిని కలిగిస్తాయని, భక్తి మార్గంలో నడిచే వారు ద్వేషం, అహంకారం దూరం చేసుకొని ప్రేమ, సహనం, క్షమ వంటి గుణాలను పెంపొందించుకుంటారు. అందుకే భక్తి మార్గమే నిజమైన శాంతి మార్గమని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ పేర్కొన్నారు. శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్రపల్లకి సేవ రథయాత్ర 5వ రోజు సోమవారం ఉదయం 6 గంటలకు మహాబత్‌పూర్ నుంచి రాయికోడ్ క్రాస్ రోడ్, శంశోద్దిన్‌పూర్, న్యాల్ కల్, మిర్జాపూర్, ముంగి, రుక్మాపూర్ గ్రామాల మీదుగా రాత్రికి హద్నూర్ దత్తగిరి ఆశ్రమానికి చేరుకుంది. మధ్యాహ్నం ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమం వద్ద భక్తులు విరామం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు ముంగి ఆశ్రమం నుంచి బయలుదేరి రుక్మాపూర్ మీదుగా హద్నూర్ చేరుకుంది. గ్రామంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నిండు కలశాలతో భజన సంకీర్తనలతో ఘనంగా స్వాగతం పలికారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హద్నూర్, రాయికోడ్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. న్యాల్ కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది భక్తులకు ప్రథమ చికిత్స మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజశ్రీ నందిని మాత, విశ్వగిరి మహారాజ్, రాజశేఖర్ గౌడ్, విట్టల్, రవి, రామ్ రెడ్డి, మల్లయ్య, ఎం. రాజ్‌కుమార్, బి. విజయ్‌కుమార్, విఠల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సంగారెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## బి.ఆర్ఎస్ పార్టీలో నుండి ఎంఐఎంలో చేరిక

**కొండాపూర్ మేజర్ న్యూస్**



బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది యువకులు అనంతసాగర్ గ్రామంలో పార్టీని (ఎంఐఎం)లో చేరారు.సదాశివపేట కన్వీనర్ గౌస్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనంతసాగర్ ప్రెసిడెంట్ అజీమ్ భాష, వైస్ ప్రెసిడెంట్ మహమూద్, షోయబ్ అఫ్రోజ్, మైబోలి అజ్మత్ తదితరులు పాల్గొన్నారు. యువకులు ఎంఐఎం పార్టీ కండువాలు ధరించి తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన లక్ష్యంగా కమిటీ ఏర్పాటు చేసి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. గ్రామంలో ఎంఐఎం బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామనికి చెందిన లక్ష్మీ బాయి దొండి రావు కుమార్తె యొక్క కళ్యాణ లక్ష్మి చెక్కు మరియు అదే గ్రామానికి చెందిన అరె మారుతి రావు సీఎంఆర్ఎఫ్ చెక్కు 60000 రూపాయల చెక్కును సోమవారం లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట శ్రీనివాస్ రెడ్డి, మనోహర్ పాటిల్, నాగి రెడ్డి,శివ రెడ్డి లోకేష్ రెడ్డి, మస్తాన్ సబ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం, దుదగొండ గ్రామపంచాయితీ పరిధిలోని గట్ లింగంపల్లి గ్రామంలో సోమవారం మహిళ సమైక్య భవనానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రూ.10 లక్షలతో (ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు) నిర్మించబోతున్న భవనం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణలకు సౌకర్యం మహిళల ఆర్థిక సాధికారతకు బూస్ట్!ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ: " గ్రామ మహిళల అభివృద్ధికి ఇది మరో అడుగు. త్వరలో పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకువస్తాం!" అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజీ రెడ్డి మాజీ సర్పంచులు బ్రహ్మానంద రెడ్డి, శేరి రాజు శ్రీకాంత్ రెడ్డి, దుదగొండ గ్రామ సర్పంచ్ చశీద్ర లీలా, ఉప సర్పంచ్ ప్రతిభ అనిల్ పాటిల్, గ్రామ పెద్దలు దౌలత్ రావు పాటిల్, ధనరాజ్ పాటిల్, మరియు వార్డు సభ్యులు మహిళా సంఘాల నేతలు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

## 12 వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత రాజు దంపతులను ఘనంగా సన్మానించిన ఉషాకిరణ్ యూత్ సభ్యులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని పి.ఎం. ఆర్ క్యాంపు కార్యాలయంలో సాధారణ మున్సిపల్ ఎన్నికలలో 12 వ వార్డునుండి గెలిచినటు వంటి పులిమామిడి మమత రాజు దంపతులను ఉషాకిరణ్ యూత్ సభ్యులు శాలువాలతో మరియు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా బామిని రవి కుమార్ మాట్లాడుతూ మా చిన్నానాటి మిత్రుడు పులిమామిడి రాజు రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎత్తుకు యెదగాలని వారు ఇట్టి సందర్భంగా గుర్తు జేశారు. ఇలాంటి మంచి మిత్రుడు మాకందరికి దొరకడం మా పూర్వజన్మ సుకృతమని బామిని రవి మరియు బుసరెడ్డి పల్లి వెంకటేశం అన్నారు. అదేవిధంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఇంత చక్కటి మిత్రులు నా వెన్నంటు ఉండి ముందుకు నడిపిస్తున్నందుకు ఉషాకిరణ్ యూత్ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరికి మరియు మిత్రులందరికి మరియు శ్రేయోభిలాషులకు ముందుగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు, సభ్యులు, మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## పాశమైలారం పారిశ్రామిక వాడలో 55వ

# జాతీయ భద్రత దినోత్సవ ర్యాలీ

### -- ఇండస్ట్రియల్ కార్మికులకు భద్రత నియమాలపై అవగాహన కల్పించిన అధికారులు




**పటాన్ చెరు,సూర్య మేజర్ న్యూస్**

పటాన్ చెరు నియోజకవర్గంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో 55వ జాతీయ భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి పరిశ్రమల ఇన్స్పెక్టర్ శ్రీవిద్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా అధికారులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పారిశ్రామిక ఎస్టేట్‌లోని వివిధ పరిశ్రమల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. అనంతరం మాట్లాడిన అధికారులు,భద్రతా నియమాలు, నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి కార్మికుడి బాధ్యత యాజమాన్య అని స్పష్టం చేశారు. పని ప్రదేశాల్లో ఎటువంటి రాజీ లేకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని, ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరమని తెలిపారు. సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడంలో యజమాన్యం, కార్మికులు ఇద్దరూ సమాన బాధ్యత వహించాలని పేర్కొన్నారు. సురక్షితమైన,ఆరోగ్యకరమైన పారిశ్రామిక వాతావరణ నిర్మాణమే లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించబడిందని,భద్రతపై సమిష్టి బాధ్యతను మరింత బలపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని స్థానిక చేనేత సహకార సంఘంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణ చైర్మన్, వైస్ చైర్మన్ పద్మశాలి కుల నలుగురు కౌన్సిలర్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సదాశివపేట పట్టణంలో పద్మశాలి కుల సంఘ భవన నిర్మాణం కోసం ల్యాండ్ అలాట్మెంట్ (భూమి కేటాయింపు) కల్పించేందుకు జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇస్తూ, పట్టణ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా, ఇండ్ల స్థలాలు లేని పద్మశాలి పేదలకు ప్రభుత్వ పరంగా ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు బిట్ల నికిత ప్రేమ్, ప్రియాంక పవన్, ఫణి క్రిష్ణ, నాగుల మణెమ్మ విజయ్ హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు సత్యనారాయణ, రాష్ట్ర యువజన అధ్యక్షుడు గంధమల్లె రాజు, ఈ కార్యక్రమ సభాధ్యక్షులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శినక్క ప్రభాకర్, మార్కండేయ మందిరం చైర్మన్ లడ్డు (వెంకన్న), కుల సంఘం పెద్దలు గున్నాల సత్యం, చిలువేరి వెంకన్న, సిద్దాపురం రాములు, యెన్నం మల్లేశం, నాగారం గోపాల్, పోల సిద్దిరాములు, మాణిక్యం, జి.క్రిష్ణ, కొంగరి ప్రభు, నాగారం పెంటన్న, మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పద్మశాలి సంఘ అభివృద్ధికి మరియు పేదల సంక్షేమానికి అందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. సంఘ ప్రతినిధులు విరాళం అందించినందుకు మరియు హామీలు ఇచ్చినందుకు వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవికి కృతజ్ఞతలు తెలిపారు.

## సెయింట్ ఆంథోని పాఠశాలలో బహుమతుల ప్రధానోత్సవం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

శనివారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని సంయుక్త ఇంటర్నేషనల్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలో సెయింట్ ఆంథోనిస్ పాఠశాల విద్యార్థులు వారి యొక్క మెరుగైన ప్రాజెక్టులను ప్రదర్శించి మొదటి బహుమతి సాధించడం జరిగింది. ఇందులో భాగంగా సంయుక్త ఇంటర్నేషనల్ పాఠశాల ఉపాధ్యాయులు వారికి బహుమతులను అందించడం జరిగింది. అదేవిధంగా వాక్సిన్ యూనివర్సిటీలో నిర్వహించిన సైన్స్ ఎక్స్పోలో సెయింట్ ఆంతోనీస్ పాఠశాల విద్యార్థులు మరోసారి వారి యొక్క ప్రతిభను చాటారు. వాక్సిన్ యూనివర్సిటీలో వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించారు ఇందులో భాగంగా క్విజ్ ,ఆర్ట్స్, సైన్స్ ప్రాజెక్టకు సంబంధించిన రంగాల్లో సెయింట్ ఆంథోని పాఠశాల విద్యార్థులు క్విజ్ లో మొదటి బహుమతిని సైన్స్ లో రెండో బహుమతిని అందుకోవడం మరోసారి వారి యొక్క విద్యా ప్రతిభను చాటడం జరిగింది. విద్యార్థులు తయారుచేసిన 'స్మార్ట్ అగ్రికల్చర్ ఫ్రెండ్ 'అనే ప్రాజెక్టు అందర్నీ చాలా ఆకర్షణీయంగా ఆకట్టుకోవడం జరిగింది ఇందులో భాగంగా తేదీ2- 3 -2026 నాడు పాఠశాల చైర్మన్ ఈ అంథోనీ రెడ్డి మరియు ప్రిన్సిపల్ ఆనంద్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ వారి యొక్క ప్రతిభను మెచ్చుకుంటూ పాఠశాల ఆధ్వర్యంలో వారికి బహుమతులు అందించడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాల చైర్మన్ అంతోని రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇలా ఉన్నత దిశకు చేరే విధంగా పోటీపడే ప్రపంచంలో వారి యొక్క ప్రతిభను చాటాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాల చైర్మన్ అంతోని రెడ్డి ప్రిన్సిపల్ ఆనంద్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ సబితా కోఆర్డినేటర్ అనిషా మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## రంజాన్ ఉపవాసం సందర్భంగా వైభవంగా ఇఫ్తార్ విందు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) సంగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎం.ఎం క్లాసిక్ గార్డెన్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఐక్యతకు వేదికగా ఇఫ్తార్

సూర్యాస్తమయం అనంతరం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఖర్జూరాలు మరియు నీరు తో ఉపవాసాన్ని విరమించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రమజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, దానం చేసే గుణానికి ప్రతీక అని తెలిపారు. ఇలాంటి ఇఫ్తార్ విందులు సమాజంలో సోదరభావం, మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

ప్రత్యేక విందు భిన్నత్వంలో ఏకత్వం

విచ్చేసిన అతిథుల కోసం హలీమ్, పండ్లు, వివిధ రకాల మిఠాయిలతో విందు ఏర్పాటు చేశారు. అన్ని వర్గాలకు చెందిన వారు కలిసి ఒకే చోట కూర్చొని భోజనం చేయడం ద్వారా ఐక్యతను ప్రదర్శించారు.

నిర్వాహకుల సందేశం

ఈ కార్యక్రమంలో ఎస్ఐఓ సంగారెడ్డి (స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్) ప్రతినిధులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజంలో శాంతి, సోదరభావం నెలకొనాలని ఆకాంక్షించారు. చివరగా ఎస్ఐఓ సంగారెడ్డి నిర్వాహకులు హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కంది మండల సమైక్య రివ్యూ సమావేశం

**కంది సూర్య మేజర్ న్యూస్**

సోమవారం కంది మండల సమైక్య మరియు సమావేశం జరిగింది ఈ సమావేశంలో సెల్ఫ్ అసిస్టెంట్ మేనేజర్ శివలక్ష్మి పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో మండల సెల్ఫ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శివలక్ష్మి మాట్లాడుతూ సెర్ప్ యాక్టివిటీస్ పైన చర్చించడం 2025 26 ఆర్థిక సంవత్సరం గాను మహిళా సంఘాలకు 35 కోట్ల టార్గెట్ ఇవ్వడం, ఇప్పటివరకు కంప్లీట్ గా 100% 35 కోట్లు మహిళా సంఘాల సభ్యులకు ఇప్పించడం తద్వారా అదేవిధంగా చీ=ావీ ప్రాజెక్టు కింద లోకోస్ లో డాటా ఎంట్రీ ట్రాన్సాక్షన్,సభ్యులుగా ఆర్థిక స్థితిగతులు ఎంట్రీ చేయడం జరుగుతోంది ఇది మార్చి 20వ తేదీ వరకు పూర్తి చేయాలని సెర్ప్ జజుూ గారి ఆదేశాల మేరకు చేయడం అలాగే గ్రామ సమైక్య భవనాల నిర్మాణం ప్రగతిపై కూడా చర్చించడ . ఇంకా శంకుస్థాపన చేయని గ్రామాలలో త్వరగా పూర్తిచేసి పనులు ప్రారంభించాలని చెప్పడం జరిగింది. అలాగే వయోజన విద్యా క్రింద సంఘ సభ్యులకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం లో భాగంగా చదువు నేర్పడం జరుగుతోంది ఆ సభ్యులందరికీ ఈనెల 29వ తేదీ రోజున అన్ని గ్రామాల్లో పరీక్ష నిర్వహించడం జరుగుతా ఉంది కాబట్టి అన్ని గ్రామాల్లో పరీక్షకు సంసిద్ధంగా ఉండాలని చెప్పడం .మరియు పీఎంఫమ్ లో ఫుడ్ ప్రాసెస్ యూనిట్ లకు కోసం గాను సబ్సిడీ లోన్స్ ఉన్నాయి ఈ మార్చ్ లోపల వినియోగించు కోవాలి అని తెలపటం జరిగింది ఈ సమావేశంలో సీసీలు శశికళ,సంతోష,ప్రవీణ,స్వప్న భారతి అకౌంటెంట్ పల్లవి వివోఏలు నగేష్ వీరేశం ఊర్మిళ మల్లేశ్వరి అన్ని గ్రామాల వివోఏలు పాల్గొనడం జరిగింది.



సూర్య

మంగళవారం 03 మార్చి 2026

# ఇస్నాపూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

-- తొలి పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ స్పష్టం

--ప్రతి మున్సిపాలిటీకి రూ.15 కోట్ల నిధులు

-- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

-- పారిశుద్ధ్యం,మంచినీరు, విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు




**పటాన్ చెరు,సూర్య మేజర్ న్యూస్**

నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లక్డారం వార్డు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత అధ్యక్షతన నిర్వహించిన తొలి పాలకవర్గ సమావేశానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులను ఈ సందర్భంగా సన్మానించారు.సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఐదు మున్సిపాలిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం రూ.15 కోట్ల చొప్పున నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ నిధులను వార్డు వారీగా మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించనున్నట్లు పేర్కొన్నారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఐదు సంవత్సరాలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి వార్డును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి సరఫరా,విద్యుత్ సమస్యలు,పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవి రెడ్డి,కమిషనర్ వెంకట కిషన్, కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా వైఫల్యం చెందిందని. గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ సూర్య న్యూస్,**

తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న హైదరాబాద్ బ్రాండ్ దెబ్బ తీసే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని మండిపడ్డారు హైదరాబాద్ లో చాలామంది టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నందున హైదరాబాద్ ప్రజల మీద హైడ్రాలతో, మూసీ నది ప్రక్షాళనతో, హైదరాబాద్ ప్రజల మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష తీసుకుంటున్నారని తెలిపారు మూసినది పేరు మీద లక్షా 40 వేల ఇండ్లను కూల్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకున్నదని లక్షల కుటుంబాలు రోడ్లమీదకి వస్తాయని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు పేదవారిలను కూల్చడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని ధనవంతులై గాని, పెద్ద పెద్ద హోటల్లు రిసార్ట్ లు ఎక్కడ కూడా కూల్చలేని దాఖలు లేవు వారితో నేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం సెటిల్మెంట్ రాజకీయాలు చేసుకుంటున్నారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర పాలనను అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేసి పేదవారి జీవితాలతో చెలగాటమాడుతూ ఢిల్లీ బాసులకు మూటలు పంపే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని తెలిపారు. క రేవంత్ రెడ్డి విధానాల వలన హైదరాబాద్లో వ్యాపార రంగం కుప్పకూలిందని రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు అయినదని, బిల్డర్స్ తాము కట్టిన విల్లాలు, అపార్ట్మెంట్లు, అమ్ముడు పోక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారింది అన్నారు .మెట్రో విస్తరణ కూడా ఎక్కడ చేయడం లేదన్నారు, ఎల్ అండ్ టి కంపెనీ వారిని బెదిరించి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ వసూళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని తెలిపారు, ఎల్ అండ్ టి పేరు మీద ఉన్న భూములను కూడా మార్కెట్లో అమ్మే కుట్రను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నారని తెలిపారు, హైదరాబాద్ లో పెట్టుబడి పెట్టడానికి భయమవుతుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు కక్ష పూరితమైన రాజకీయాలను మానుకోవాలన్నారు పేదల జీవితాలతో చెలగాటమాడిన ఏ ప్రభుత్వం కూడా నిలబడదన్నారు

# ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో, మహిళా సంఘాలకు, అవగాహన సదస్సు.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని దేవనూరు రైతు వేదిక యందు ,సోమవారం నాడు ,రాయ్ కోడు డివిజన్ పరిధిలోని ,ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో ,మహిళా సంఘాలకు (సామర్థ్య నిర్మాణం) కూరగాయల సాగు, పండ్లతోటల పెంపకం గురించి ,అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు .ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు మాట్లాడుతూ !వ్యవసాయ సాగులో కొత్త సాంకేతిక పరిజ్ఞానం రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఎఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ! ఆయిల్ ఫామ్, పండ్ల తోటలు ,కూరగాయలు, సాగు చేసి రైతులు,అధిక లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ్ చంద్రరావు ,ఏపిఎం చంద్రశేఖర్ ,ఆత్మ డైరెక్టర్ వీరారెడ్డి, ఎఇఓ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**సిద్ధిపేట రూరల్, మేజర్ న్యూస్:**



గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్టు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సంపత్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరవ రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో కంటి సమస్యలు మహిళల ఆరోగ్య సమస్యలు సాధారణ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించగా, గ్రామానికి చెందిన సుమారు 120 మంది ప్రజలు పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారన్నారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సాగర్, గైనకాలజిస్ట్ డాక్టర్ సాయి లీల, ఆప్తాల్మాలజిస్ట్ డా. శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఐశ్వర్య, ఆరోగ్య బోధకులు సత్యనారాయణ తో పాటు చిన్నకోడూరు పిహెచ్సి వైద్య సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాలపురం భానుచందర్, ఉప సర్పంచ్ కోడి రాజు, స్థానిక నాయకులు చింతల రాజ్ వీర్, గ్రామ పాలకమండలి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నరసింహ చారి, కారోబార్ దాసరి సంతోష్, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయం ద్వారా రైతులకు అదనపు రాబడి



**చేర్యాల మేజర్ న్యూస్......**

సమీకృత వ్యవసాయం ద్వారా రైతులు అదనపు రాబడి పొందవచ్చునని రైతు ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి అన్నారు.సోమవారం చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామ రైతు వేదికలో వ్యవసాయ శాఖ డివిజన్ ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ రైతులు పాడి పంటను అనుసంధానం చేస్తూ వ్యవసాయంలో ఆవులను,గేదెలను, కోళ్లను సమకృతంగా పెంచడం వల్ల అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని అన్నారు వీటితోపాటు ప్రాచీన వరి విత్తనాలు అయిన చిట్టి ముత్యాలు, బుడమ వడ్లు,పొట్టి మునగలతో,సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు విత్తనాలను కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్,ఉపసర్పంచ్ సురేందర్,ఏఈఓ శ్రావ్య, రైతులు పాల్గొన్నారు

# మార్చి 12న పటాన్ చెరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహణ
## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
## మార్చి 10,11న మహిళల క్రీడా పోటీలు



**పటాన్ చెరు,సూర్య మేజర్ న్యూస్**

పటాన్ చెరు నియోజకవర్గంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఈ నెల 12న ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయని వెల్లడించారు. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.గత 25 సంవత్సరాలుగా పటాన్ చెరు కేంద్రంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,మహిళా సంఘాల సభ్యుల కోసం మార్చి 10, 11 తేదీలలో మైత్రి మైదానం వేదికగా క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు మార్చి 12న బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.నియోజకవర్గంలోని మహిళలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్,ఇందిరా క్రాంతి పథం అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో శ్రీనివాస్ నక్కాకు పీహెచ్.డీ

## నైట్రోసమైన్ మలినాల గుర్తింపుపై కీలక పరిశోధన



**పటాన్ చెరు,సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి శ్రీనివాస్ నక్కా డాక్టరేట్ పట్టాకు అర్హత సాధించారు. ఔషధ తయారీలో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ఆయన చేసిన పరిశోధనకు ప్రాధాన్యత లభించింది.నాణ్యత ఆధారిత రూపకల్పన, పర్యావరణ హిత రసాయన సూత్రాల ఆధారంగా ఔషధాల్లో నైట్రోసమైన్ మలినాల గుర్తింపు అంశంపై ఆయన సిద్ధాంత వ్యాసం సమర్పించారు. మార్గదర్శకుడు డాక్టర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు వివరాల ప్రకారం, ఆధునిక ఔషధాల్లో కనిపించే మలినాలను ఖచ్చితంగా గుర్తించేందుకు సున్నితమైన విశ్లేషణ పద్ధతులను అభివృద్ధి చేశారు.వివిధ యాంటీబయాటిక్, నొప్పి నివారణ,ఇతర కీలక ఔషధాల్లో మలినాలను గుర్తించేందుకు రూపొందించిన ఈ విధానాలు ఔషధ భద్రతకు తోడ్పడతాయని తెలిపారు.ఈ విజయంపై గీతం యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం



## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...**

గ్రామాల సర్వతో ముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతా యుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు (నాలుగు మండలాలకు చెందిన 4వ బ్యాచ్) నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ,శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో గ్రహించి, శిక్షణలో నేర్చుకున్న అన్ని విషయాలు గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామానికి మంచి చేయాలన్న, గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా చట్టపరమైన నిబంధనల మేరకు అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎలా గుర్తించాలి, వాటిని ఎలా పరిష్కరించాలి, అందుబాటులో ఉన్న నిధులను ఎలా సక్రమంగా వినియోగించుకోవాలి వంటి అంశాలపై ఈ శిక్షణ ద్వారా స్పష్టత లభిస్తుందని పేర్కొన్నారు.ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యతని అన్నారు. నిధులను సక్రమంగా వినియోగించి, ప్రాధాన్యత ఆధారంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను మార్చి 31 లోగా పూర్తిచేయాలని కోరారు.ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సవ్యంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా పనిచేయాలని సర్పంచులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శిక్షణ తరగతులకు సంబంధించిన మెటీరియల్‌తో కూడిన బ్యాగులను జిల్లా కలెక్టర్ సర్పంచులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, డి.డబ్ల్యూ.ఓ లలిత కుమారి ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవనాల శంకుస్థాపన

**కొండాపూర్ మేజర్ న్యూస్**

గొల్లపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించరూ. గ్రామ అభివృద్ధికి మరో ముందడుగుగా ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, యువకుల సమక్షంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రియాంక నర్సింలు, వార్డు సభ్యులు బంటు సత్యనారాయణ, గొల్ల శ్రీకాంత్, గోసుల శ్రీకాంత్, మన్నే ఎల్లయ్య, వన్నె రామయ్య, కొత్తగడి నవనీత వీరారెడ్డి, కుమ్మెర శ్రీకాంత్ గౌడ్, అన్వర్ పాషా తదితరులు హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు, సంఘాల బలోపేతానికి ఈ భవనాలు దోహదపడతాయని తెలిపారు.గ్రామ పెద్దలు పాతూరు వెంకట్ రెడ్డి, లోక రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామా గౌడ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా సంఘం సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ఉత్సాహాన్ని తీసుకొచ్చారు.మహిళా సమాఖ్య భవనాల నిర్మాణంతో గ్రామంలో మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం లభించనుంది.



# సీఎం కప్2025లో మెరిసిన సంగారెడ్డి ఈతగాళ్లు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో సంగారెడ్డి జిల్లా విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ విశిష్ట విజయాలు సాధించారు. ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెండవ ఎడిషన్ సీఎం కప్2025 స్విమ్మింగ్ పోటీలలో మహమ్మద్ అబ్దుర్ రెహమాన్, ఉజైర్ పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు. సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్లోకా శ్రీవాణి హై స్కూల్‌కు చెందిన విద్యార్థి ముహమ్మద్ అబ్దుల్ రెహమాన్ సిద్దిఖ్ గ్రూప్2 విభాగంలో 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే కరుణ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి ఉజైర్ గ్రూప్3 విభాగంలో బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలో రజత పతకం, ఫ్లై ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి ద్విగుణ విజయాన్ని నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య విజేతలను అభినందిస్తూ వారి చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడం సీఎం కప్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి క్రీడాకారులను అభినందిస్తూ, క్రమబద్ధమైన సాధనతో ముందుముందు జాతీయ స్థాయిలోనూ రాణించాలని సూచించారు. కఠినమైన పోటీ వాతావరణంలో శ్రద్ధ, పట్టుదలతో పోటీపడి ఈ విజయాలను అందుకోవడం అభినందనీయమని అన్నారు. జిల్లా స్విమ్మింగ్ ఇంచార్జ్ శేషు కుమార్ కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఇతర జాతీయ స్థాయిలోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బేగంపేట సర్పంచ్ ఉమా సాయి గౌడ్

**కంది సూర్య మేజర్ న్యూస్**

కంది మండలం బేగంపేట గ్రామంలోని వాటర్ ట్యాంక్ పక్కనగల ప్రభుత్వ స్థలాన్ని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గ్రామ కార్యదర్శి యొక్క ఫోర్జరీ సంతకాలతో డాక్యుమెంట్ సృష్టించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టారని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు సర్పంచ్ ఉమా సాయి గౌడ్ ఫిర్యాదు చేశారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఇల్లు నిర్మాణం చేపడుతున్న వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలని వెంటనే ఇంటిని కూల్చివేయాలని కలెక్టర్ కు సర్పంచ్ ఉమా సాయి గౌడ్ ఫిర్యాదు చేశారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం



**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**

నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తొగుట సిఐ లతీఫ్ అన్నారు.కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగోల్ తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు, ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ లతీఫ్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు,ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువత అసాంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని,సూచించారు.గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరుణాకర్ మాజీ సర్పంచ్ కిరణ్ చారి ఉపసర్పంచ్ రవి ఎల్లు శ్రీనివాస్ రెడ్డి సుదర్శన్ చారి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20012002 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన గురువులను ఘనంగా సత్కరించి, కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. 25 సంవత్సరాల అనంతరం అందరూ ఒకే వేదికపై కలుసుకొని విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను నెమరువేశారు.వివిధ రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడి తమ జీవిత ప్రయాణంలో ఎదురైన కష్టనష్టాలు, సుఖసంతోషాలను పరస్పరం పంచుకున్నారు. విద్యార్థి దశలో చేసిన అల్లరి పనులు, గురుశిష్యుల మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఆనందం వ్యక్తం చేశారు.కేరింతలు, ఆటపాటలతో రోజంతా సందడిగా గడిపిన ఈ సమ్మేళనం స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా గడిపారు.

# కత్తుల నర్మద కు నంది అవార్డు

**బ్యూటీషన్ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నర్మద**

**నాడు సైమా, నేడు నంది అవార్డు**

**కష్టపడి పని చేస్తేనే ఏదైనా గుర్తింపు**

**- నంది అవార్డు గ్రహీత కత్తుల నర్మద**



**చేర్యాల మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బ్యూటిషన్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కత్తుల నర్మద నంది అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని బీర్ల మందిరంలోని భాస్కరాచార్య ఆడిటోరియంలో సోమవారం ఏర్పాటు చేసిన నంది అవార్డుల ప్రధానోత్సవంలో సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా కత్తుల నర్మద బ్యూటిషన్ రంగంలో నంది అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కత్తుల నర్మద మాట్లాడుతూ... ఏ రంగంలో అయినా పట్టుదలతో సమయస్ఫూర్తితోకష్టపడి పని చేస్తేనే గుర్తింపు వస్తుందని ఆమె అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కష్టపడి నేర్చుకొని పని చేస్తున్నానని తెలిపారు. మనకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని కష్టాన్ని ఇష్టపడి పని చేస్తే ఏ రంగంలో అయినా ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. బ్యూటిషన్ రంగంలో తనను గుర్తించి, ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో నంది అవార్డు ఇచ్చి ప్రోత్సహించిన శైలజ రెడ్డి, మౌనిక లకు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి

**ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు ముంద్రాతికృష్ణ మాదిగ**

**గజ్వేల్.సూర్య .. న్యూస్.**

గజ్వేల్ పట్టణంలోని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో ఒక స్థానం మాదిగలకు ఇవ్వాలని గత లోక్సభలో ఒక టికెట్ కూడా ఇవ్వకుండా మాదిగలకు చేసిన అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దుకోవాలని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుండి పార్లమెంటులో ప్రాతినిధ్యం లేకుండా చేస్తున్నారు అన్నారు ఇప్పటికే రాజ్యసభలో ప్రాతినిధ్యం కలిగి ఉన్న రెడ్డి బీసీ వర్గాల వారికే ఇచ్చే బదులు అసలే రాజకీయ ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో మాదిగలకు ఏకకాలంలో రాజ్యసభలోను లోక్సభలోను ప్రాతినిధ్యం కల్పించారని అన్నారు లోక్సభలో మంద జగన్నాథం సిరిసిల్ల రాజయ్యకు రాజ్యసభలో నంది ఎల్లయ్యకు ప్రాతినిధ్యం కల్పించారన్నారు అలాగే చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఇద్దరు మాదిగలకు మంద జగన్నాథం సుగుణ కుమారికి రాజ్యసభలో మాదిగ సామాజిక వర్గం నుండి ఆకారపు సుదర్శన ఉన్నారన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మాదిగలకు అవకాశం లేకుండా పోయిందన్నారు ప్రస్తుతం రాజ్యసభ స్థానాలలో ఒకటి మాదిగలకు కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నవీన్,స్వామి,అంజి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు

# పోచమ్మ ఆలయానికి భూమి పూజ

**మార్కుక్ మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలో పోచమ్మ ఆలయంకు ఉప సర్పంచ్ సాయిని మహేష్ గ్రామస్థులతో కలిసి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వార్డు సభ్యులు గర్జకుంట నాగరాజు,గరిజకుంట శ్రీనివాస్.పెద్ద మనిషి ఇసాకాంటి రాజు .చంద్రయ్య.నర్సింలు రాములు.యాదగిరి .మల్లేష్ దుర్గయ్య .రమేష్ .గణేష్ .దేవి తదితరులు పాల్గొన్నారు

# నరసన్నపేటలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం

**మర్కుక్ మేజర్ న్యూస్:**

గ్రామాల్లో నేరాలను నియంత్రించేం దుకు, అసాంఘికకార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని మర్కుక్ ఎస్ఐ దామోదర్ అన్నారు.సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని నర్సన్నపేట గ్రామంలో దాత రామాంజనేయ రైస్ మిల్లు డైరెక్టర్ బుద్ద బాలనారయణ సహాకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యెంబరి రామచంద్రం యాదవ్, సర్పంచ్ బాలనర్సయ్య ,ఉప సర్పంచ్ ఊడెం రాంరెడ్డి,మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి , పంచాయతి కార్యదర్శి శ్వేత, వార్డు సభ్యులు ,మహిళలు ,గ్రామస్థులు ,తదితరులున్నారు.



### దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో..

# నూతన పాలకవర్గం తొలి సర్వసభ్య సమావేశం..

## సమావేశానికి హాజరైన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..




**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం తొలి సర్వసభ్య సమావేశం సోమవారం రోజున నిర్వహించబడింది. ఈ సమావేశానికి దుబ్బాక ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్ వైస్ చైర్‌పర్సన్ ఆస సులోచన స్వామి వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పట్టణ సమస్యలపై విస్తృత చర్చ**

సమావేశంలో మున్సిపల్ పరిధిలోని పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు.డబుల్ బెడ్ రూమ్ గృహాల ప్రాంతాల్లో డ్రైనేజ్ సమస్యలు మురికి కాలువల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పట్టణంలోని దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయాలని ముఖ్యంగా ఐటీఐ కాలేజీకి వెళ్లే రహదారిని అత్యవసరంగా అభివృద్ధి చేయాలని సూచించారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పు పెరుగుతోందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని కౌన్సిలర్లు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.వీధి కుక్కల పెరుగుదలపై ప్రత్యేక చర్యలు తీసుకుని కుటుంబ నియంత్రణ (స్టెరిలైజేషన్) కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.పరిశుద్ధ సిబ్బంది పనితీరుపై కఠిన పర్యవేక్షణ ఉండాలని సిబ్బంది విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిబంధనల ప్రకారమే నియామకాలు ఉండాలని స్పష్టం చేశారు.పట్టణంలో తాగునీటి వృథా కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మున్సిపల్ టెండర్ల విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని పక్కా నిబంధనల ప్రకారమే టెండర్లు వేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఎఫ్ ఎస్ టి పి. ఎఫ్ ఏ ఈ సి ఏ ఎల్. ఏస్ ఎల్ యు డి జి ఈ. ట్రీట్మెంట్ ప్లాంట్. నిర్వహణలో నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నిస్తూ తక్షణమే సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేసి దుబ్బాకను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.పాలకవర్గం అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.

# బొప్పాపూర్ గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన సిద్దిపేట డీసీపీ సుభాష్ చంద్రబోస్. దుబ్బాక సి ఐ రాజేష్ భూంపల్లి ఎస్ ఐ హరీష్ గౌడ్....





**దుబ్బాక మేజర్ న్యూస్....**

అక్బర్ పేట భుంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్ గ్రామంలో సోమవారం రోజున సీసీ కెమెరాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట డి సి పి సుభాష్ చంద్రబోస్ గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణకు తోడ్పడటమే కాకుండా ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందని తెలిపారు. సాంకేతికతను వినియోగించి గ్రామాలను మరింత సురక్షితంగా తీర్చిదిద్దాలని సూచించారు.గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ భద్రతే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బొప్పాపూర్ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు గ్రామ ప్రజల సహకారంతో ఈ సీసీ కెమెరాల ఏర్పాటు జరిగిందని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక సీఐ రాజేష్ భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్ పాల్గొని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాలు శాంతి భద్రతల పరిరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.బొప్పాపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోనాపురం పద్మ వార్డ్ సభ్యులు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం పోలీస్ అధికారులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం చేశారు.

# కరాటే లో దుబ్బాక దిశా స్కూల్ విద్యార్థుల ప్రతిభ..

**దుబ్బాక మేజర్ న్యూస్....**



నేటి సమాజంలో బాలికలకు ఆత్మరక్షణ విద్య కరాటే ఎంతో అవసరమని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఉదయం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామంలోని క్రీడా ప్రాంగణం లో యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వారి ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, హర్షవర్ధన్ పి.టి శ్రీనివాస్ గౌడ్ పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ పరీక్షల్లో దుబ్బాక మండలం నుండి సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొనగా ఆరుగురు విద్యార్థులు విజేతలుగా నిలిచి సర్టిఫికెట్లు బేల్ట్స్ సొంతం చేసుకున్నారు. ఎల్లో బెల్ట్ సాధించినవారు. దుబ్బాక పట్టణం దిశా స్కూల్ డి.శాన్విత, ఎం.కళ్యాణ్ తేజ, ఎస్. ప్రద్యుమ్న, గాయత్రి వివేకానంద విద్యాలయం ఎస్ రిత్విక, ఎస్ అపూర్వ, గంభీర్పూర్ జడ్పీ.హెచ్.ఎస్ స్కూల్ బి. మను భరద్వాజ్ పాల్గొన్నారు. సర్టిఫికెట్స్ బెల్ట్స్ సొంతం చేసుకున్న వారిని దిశా స్కూల్ ప్రిన్సిపల్ కమలాకర్ యాదగిరి ఆనంద్ పి.టి నగేష్ నాగరాజు అభినందించారు.

# మసీదు కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్‌కు ఘన సన్మానం

**దుబ్బాక మేజర్ న్యూస్...**

గత దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ చాంద్ మియాను గౌరవిస్తూ దుబ్బాక మండల మసీదు కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ బాధ్యులు కౌన్సిలర్ నివాసానికి చేరుకుని ఆయనను పూలమాలలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. అయన తో పాటు దుబ్బాక టి ఆర్ ఎస్ నాయకులు శ్రీరామ్ రవీందర్ అస స్వామి మసీదు కమిటి అధ్యక్షులు మౌలనోద్దీన్ లకు మసీదు కమిటి ఆధ్వర్యంలో శాలువ తో సన్మానం చేశారు.ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులు. కౌన్సిలర్‌కు అభినందనలు తెలుపుతూ కులమతాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మసీదు కమిటీ అధ్యక్షులు మౌలానుద్దీన్ మాట్లాడుతూ. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని మసీదులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారంలో తమకు అండగా ఉండాలని కోరారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.సన్మాన గ్రహీత కౌన్సిలర్ మహమ్మద్ చాంద్ మియా మాట్లాడుతూ మసీదు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతి సోదరభావాన్ని పెంపొందించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహించిన కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు మహమ్మద్ మౌలానుద్దీన్ కార్యదర్శి మహమ్మద్ అల్తాఫ్ మాజీ మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ ఆసిఫ్ మహమ్మద్ జాకీర్ మహమ్మద్ షకీల్ రాజ్ మహమ్మద్ యూసుఫ్ అలీ ఖాజీ మహమ్మద్ అలీముద్దీన్ మహమ్మద్ శంషీర్ మహమ్మద్ సుహైల్ మహమ్మద్ జమీర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా

**-వెంటనే సాగు నీటిని విడుదల చేయాలి**

**-రైతు భరోసా వెంటనే విడుదల చేసి పెట్టుబడి సహాయం అందించాలి**

**-సిద్దిపేట ముస్తాబాద్ రోడ్డుపై బీఆర్ఎస్ ఆద్వర్యంలో రైతుల రాస్తారోకో**



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
సాగు నీళ్లు లేక తమ పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వెంటనే రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ కాలువల నుంచి సాగునీటిని విడుదల చేసి తమ పంటలను కాపాడాలని నారాయణరావుపేట మండల రైతులు డిమాండ్ చేశారు. సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి వద్ద సిద్ధిపేట ముస్తాబాద్ ప్రధాన రహదారిపై సాగునీటీ కోసం రైతులు రాస్తారోకో నిర్వహించారు. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ కాలువల ద్వారా వెంటనే సాగునీటిని విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీటి కోసం ఎన్నిసార్లు అధికారులను కోరినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాట్ల కాలం అయిపోయిన ఇంకా ప్రభుత్వం రైతు భరోసా వేయకపోవడం దారుణమని, వెంటనే నిధులు విడుదల చేసి రైతులకు పెట్టుబడి సహాయం అందించాలన్నారు. కాగా రైతుల రాస్తారోకోతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని రైతులను సముదాయించి రహదారిని క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుంబాల ఎల్లారెడ్డి, మాజీ ఎంపీపీ బాలమల్లు, సర్పంచ్‌లు పోతుల రమేష్, ఆకుల స్వప్న హరీశ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపల్ రూరల్ పరిధిలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన దుబ్బాక శాసనసభ్యులు

**దుబ్బాక మేజర్ న్యూస్...**



ఇటీవల మరణించిన పలువురు కుటుంబాలను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం రోజున పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దుబ్బాక మాజీ ఎంపీపీ వైట్ల మణెమ్మ , అంకం మధు తల్లి మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. చెల్లాపూర్ గ్రామానికి చెందిన వంగ బాల్ రెడ్డి ఇటీవల మరణించడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మద్దికుంట నరసింహులు కుటుంబాన్ని కూడా పరామర్శించారు. రఘోత్తంపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పిస్తూ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# వృద్ధునిపై కర్రతో దాడి చేసిన వ్యక్తి రిమాండ్.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**
మండలంలోని తోర్నాల గ్రామంలో వృద్ధునిపై కర్రతో దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు మద్దూర్ ఎస్సై ఆసిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం తోర్నాల గ్రామపంచాయతీ ముందు కనకవ్వ హోటల్ వద్ద రిక్కల లింగారెడ్డి (70) వృద్ధునిపై అదే గ్రామానికి చెందిన వగలబోయిన విక్రమ్ అను వ్యక్తి కర్రతో కొట్టి దాడి చేసినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వ్యక్తి విక్రమ్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. కోర్టు న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించి జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం...

## -ట్రైనింగ్ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా

**చిన్నకోడూర్,(సూర్య) మేజర్ న్యూస్ :**
గ్రామాల్లో శాంతి భద్రతలను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ట్రైనింగ్ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా అన్నారు. సోమవారం మండలంలోని గోనెపల్లి గ్రామంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 25 సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉంటే నేరాలను సులభంగా నియంత్రించవచ్చని...ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందే నిరోధించవచ్చునన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో నేరస్తులు నేరాలు చేయడానికి భయపడతారని, మహిళలకు, వ్యాపారస్తులకు భద్రత పెరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు సహకరించాలన్నారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, వాటితో 24 గంటలు నిఘా ఉంటుందన్నారు. యువత ఆన్లైన్ బెట్టింగుకు దూరంగా ఉండాలని... యువత కదలికల పైన తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలో మద్యపానం నిషేధం చేస్తున్నట్లు పంచాయతీ పాలకవర్గం ట్రైనింగ్ ఐపీఎస్ ఆయేషా ఫాతిమాకు తీర్మాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సిఐ శీను, ఎస్సై చంద్రమోహన్, మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేశం గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత..



**దుబ్బాక మేజర్ న్యూస్...**
దుబ్బాకఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సౌజన్యంతో బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. సోమవారం దుబ్బాక మండలం ఆరెపల్లె గ్రామానికి చెందిన సోమారం కాశయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న చీకోడ్ మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరేపల్లి గ్రామ సర్పంచ్ శెట్టి శ్రీనివాస్, ఉప సర్పంచ్ తోట్ల రేణుక యాదగిరి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెట్టి కృష్ణం రాజు, చెట్టి భూపతి, తోట్ల దేవయ్య, బైరగౌని నారాగౌడ్, తోట్ల కుంటయ్య, సోమారం ఎల్లయ్య, సోమారం శ్రీనివాస్ కుంబాల రాజు, సంఘం ప్రభాకర్ కలిసి బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. చీకోడ్ ఎంపీటీసీ పరిధిలోని పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు.

# త్రికుటేశ్వరాలయం నుండి భద్రాచలానికి తలంబ్రాలు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని పుల్లూరు బండపై ఉన్న త్రికుటేశ్వరాలయం నుండి భద్రాచలానికి గోటి తలంబ్రాలు పంపుతున్నట్లు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. సోమవారం భద్రాచల రాములోరి కళ్యానానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష ను త్రికుటేశ్వరాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. 4సారి కళ్యానానికి 3క్వింటాల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తూన్నామని రామకోటి రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్వాహలు బాలకిషన్, భక్త బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం దినోత్సవం పురస్కరించుకొని...

**దుబ్బాక మేజర్ న్యూస్..**
దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ తో పాటు పిల్లల ఆరోగ్య అభివృద్ధి కోసం మొక్కల పెంపకం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు ఈ సందర్భంగా అంగన్వాడీ పరిసర ప్రాంతాలలో పలు మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ విటోబా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వార్డ్ మెంబర్లు వివిధ ప్రజాప్రతినిధులు అంగన్వాడి సూపర్వైజర్ అమ్దుల్ మేడం అంగన్వాడి టీచర్ సరస్వతి రాములమ్మ బాలమణి ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హిత హోలీపై అవగాహన

**- ఆహారాన్ని వృథా చేయొద్దు**

**- వైస్ ప్రిన్సిపల్ గణపతి**




**గజ్వేల్ మేజర్ న్యూస్.**

పర్యావరణ హిత హోలీని ప్రోత్సహించేందుకు, రసాయనిక రంగుల హానికర ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం సహకారంతో కార్యక్రమం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ పూలతో సహజ రంగులు తయారు చేశారు. వారి సృజనాత్మకతను అభినందిస్తూ సహజ రంగులు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వైస్ ప్రిన్సిపల్ గణపతి మాట్లాడుతూ హోలీ సందర్భంగా గుడ్లు, టమోటాలు వంటి ఆహార పదార్థాలను వృథా చేయవద్దని సూచించారు. ఆహారాన్ని గౌరవించాలని, బాధ్యతాయుతంగా పండుగను జరుపుకోవాలని తెలిపారు. డా. ఎం. అలివేలు హోలీ పండుగ సంప్రదాయ ప్రాముఖ్యతను వివరించారు. పూర్వకాలంలో పూలు, ఔషధ మొక్కలతో తయారు చేసిన సహజ రంగులను ఉపయోగించేవారని, అవి ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి హితం అని తెలిపారు. విజయ భాస్కర్ రెడ్డి సహజ రంగుల తయారీలో ఉపయోగించే కొన్ని మొక్కల పూలు అలర్జీ కలిగించే అవకాశముందని, అందువల్ల జాగ్రత్తగా ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా, సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా హోలీని జరుపుకోవాల్సిన అవసరంపై స్పష్టమైన సందేశం వెళ్లింది. విద్యార్థులు స్థిరమైన వేడుకల ప్రాముఖ్యతను, సహజ రంగుల శాస్త్రీయ అంశాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గణపతి, కార్యక్రమ నిర్వాహకురాలు డా. ఎం. అలివేలు, అకాడెమిక్ కోఆర్డినేటర్ విజయ భాస్కర్ రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి డా. ఎం. భావాని, డా. ఎస్. మహేందర్, డా. ఆర్. మహేందర్ రెడ్డి, డా. జ్యోతి, సి. హెచ్. భావాని తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుతా ఘాతంతో ఇల్లు దగ్ధం

**రేగోడు మేజర్ న్యూస్ :**



విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమైన సంఘటన రేగోడు మండలంలోని లింగంపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఆర్ ఐ విజయ లక్ష్మి వెల్లడించిన వివరాలు ప్రకారం టి.లింగంపల్లి గ్రామంలో నాయికోటి పూలమ్మ ఇంటి నెంబర్ 1-32 గల ఇల్లు ఉదయం నీళ్ళు వేడిచేయడానికి వాటర్ హీటర్ పెట్టడంతో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఇంట్లో ఉన్న సామాగ్రి తో పాటు ఐదువేయిల రూపాయల నగదు, సుమారుగా ఇళ్లుతో సహా మొత్తం నాలుగు లక్షల ఆస్తినష్టం జరిగిందని ఆర్ ఐ తెలిపారు. నష్టపోయిన బాధితురాలిని ప్రభుత్వం చొరవతీసుకొని ఆదుకోవాలని, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

## ఐదవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

సోమవారం నాడు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర బోటనీ × , పొలిటికల్ సైన్స్-1 ,మ్యాథ్స్ -1బా పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 6706 గాను 6401 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 612 గాను 592 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో ఐదవ రోజు హాజరు శాతం 95.55% గా నమోదైంది. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్య వేక్షించారనీ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రేమ అనురాగాలకు ప్రతీక హోలీ రంగు రంగుల రంగేళి:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్**



ప్రేమ అనురాగాలకు ప్రతీక హోలీకొల్చారం మండల గ్రామాల్లో ఘనంగా హోలీ పండగ జరుపుకున్న గ్రామ యువకులు ప్రజలు ఒకరోజు ముందుగానే చిన్న పెద్ద అనే లేకుండా కుల మతాలకు అతీతంగా ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ ప్రేమ అనురాగాలను చాటుకున్నారు హోలీ పండుగ (రంగుల పండుగ) చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఫాల్గుణ పూర్ణిమ తర్వాత జరుపుకుంటారు. ఈ పండుగ వసంత రుతువు ప్రారంభానికిసామాజిక ఐక్యతకు నిదర్శనంగా భావిస్తారు. ప్రజలు రంగులు చల్లుకుంటూ ఆనందంగా జరుపుకుంటారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో హోలీ ఒకటి. ఈ పండుగను సత్య యుగం నుంచి భారతదేశంలో జరుపుకుంటున్నట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. హోలీని హోళికా పూర్ణిమగా కూడా పిలుస్తారు. హోలీ పండుగ వసంత రుతువు రాకను సూచిస్తూశీతాకాలం ముగింపును తెలియజేస్తుంది. ఈ సమయంలో ప్రజలు గులాబీ రంగు రంగులతో ఒకరినొకరు రంగులు పూసుకుంటారు. ప్రేమ అనురాగాలకు నిదర్శనమే ఈ హోలీ పండగ. హోలీ కేవలం రంగులు చల్లుకునే పండుగ మాత్రమే కాదు. ఇది అనేక భావాలను, అంతరార్థాలను కలిగి ఉంది. ప్రకృతి కొత్త చిగుళ్లతో పచ్చదనంతో నిండి కళగా కనిపిస్తుంది. హోలీ పండుగ నూతన జీవితానికి,పునర్జన్మకు, ఆనందానికి చిహ్నంగా నిలుస్తుంది ఈ పండగ సందర్భంగా గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఉప సర్పంచ్ గోపి మాజీ సర్పంచ్ రాజాగౌడ్ రామకృష్ణ గౌడ్.వనమాల శ్రీధర్ అశోక్ గౌడ్ అరికలనాగరాజు. ప్రశాంత్ మహేశ్వర్ రెడ్డి దుర్గ ప్రసాద్ గౌడ్ బాలరాజు కృష్ణ అంజనిపుత్ర శ్రీశైలం కుమ్మరినాగరాజు . దేవన్న గారి ప్రశాంత్. అక్రమ్.తమ్మలి సంతోష్. వడ్ల శివకుమార్. అనిల్ మంగళ సిద్దు సాకలి శ్రీనివాస్. ఎర్రోల్ల శ్రీను. పాండ్ర శ్రీను. గడ్డం యాదగిరి. నాగూరి మనోహర్.

## వీర బైరాన్ పల్లి గా పేరు మార్చాలని ఎమ్మెల్యేకు వినతి....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



మండలంలోని బైరాన్ పల్లి గ్రామాన్ని వీర బైరాన్ పల్లి గ్రామంగా అధికారికంగా పేరు మార్చాలని కోరుతూ సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి గ్రామ సర్పంచ్ బర్మ రాజ మల్లయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజ మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బైరాన్ పల్లి గ్రామానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. గ్రామంలో రజాకారుల దాడిలో 119 మందికి పైగా అమరులైనట్లు తెలిపారు. అమరుల త్యాగాలకు గుర్తుగా గ్రామాన్ని వీర బైరాన్ పల్లి గా పేరు మార్చుతూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయాలన్నారు. ఈ అంశాన్ని ఎమ్మెల్యే శాసనసభ దృష్టికి తీసుకువచ్చి పేరు మార్చేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి వీరా బైరాన్ పల్లి గ్రామంగా అధికారికంగా పేరు మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి,

**గజ్వేల్ మేజర్ న్యూస్**



ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పుస్తకాలతో ప్రతిరోజూ కృషి చేస్తూ బోధన చేయడం ఎంతో ఆసక్తిగా, సంతోషంగా, ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కళ్యాణి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను బోధించారని అభినందించారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున మంచి విద్యను అభ్యసించి కొడకండ్ల గ్రామంకు మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని, ఉత్తమ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజూగా అజిత్ గౌడ్, వీజూగా ఉత్కర్ష, జఎవీగా తనీష్, ప్రధానోపాధ్యాయులుగా హితేష్,ాజుగా భాను తేజస్విని, ఉపాధ్యాయులుగా అక్షయ్, అవినాష్, ప్రవీణ్, అఖిలేష్, నయన్ ప్రవీణ్ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యవేక్షకులుగా రహేళ్ల, కల్పన, సాధన, సాయి ప్రియ ఉన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడిందని తెలిపారు.

## 13వ వార్డులో ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను పై చర్యలు

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 13వ వార్డులో వేరకపోయిన చెత్తాచెదాలను వార్డు సమస్యలను కౌన్సిలర్ చెలిమెల రాములు సఫాయి సిబ్బంది ఎప్పటికప్పుడు సమస్యలపై మాట్లాడి వార్డు సమస్యలను పరిష్కరిస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో సమస్యలు కరెంటు బల్బుల , వాటర్ సమస్యలు సమస్యలపై వార్డుకు సంబంధించిన సిబ్బందితోనే మాట్లాడి చేపడుతున్న 13వ వార్డు కౌన్సిలర్ చెలిమెల కుమ్మరి రాములు, మాజీ ఎంపీటీసీ పసుల నారాయణ, టీఆర్ఎస్ నాయకులు అర్క లి మల్లేష్, నాని నాని వెంకట్, బాలేష్, తదితరులు పాల్గొన్నారు